తల్లిదండ్రుల హక్కులు

# వ్యాఖ్యాత మరియు అనువాద సేవలు

తమ పిల్లల చదువుకు సంబంధించి వారికి అర్థమయ్యే భాషలో సమాచారాన్ని పొందడం అన్ని తల్లిదండ్రుల హక్కు. మీ బిడ్డ స్కూలులో చేరినప్పుడు, స్కూలుతో సంప్రదింపులు జరిపేటప్పుడు ఏ భాషను ఉపయోగించాలని మీరు కోరుకుంటున్నారనే విషయాన్ని స్కూలు మిమ్మల్ని అడుగుతుంది. మీ భాషా అవసరాలను మీ స్కూలు గుర్తించడానికి ఇది సహాయపడుతుంది, తద్వారా వారు మీకు వ్యాఖ్యాత లేదా అనువాద డాక్యుమెంట్‌లను మీకు ఉచితంగా అందించగలుగుతారు.

## మీ స్కూలు మరియు స్కూలు డిస్ట్రిక్ట్ నుంచి మీరు ఏమి ఆశించవచ్చు

**మీ బిడ్డ విద్యలో మీరు ఒక ముఖ్యమైన భాగం!**
మీ బిడ్డ  చదువు గురించి - మీ భాషలో- స్కూలు మీకు సమాచారం అందిస్తుంది. దీనిలో తరచుగా మీటింగ్‌లు మరియు సంభాషణలకు సంబంధించి అనువాద పత్రాలు మరియు భాషా వ్యాఖ్యాత కూడా చేర్చబడతాయి.

మీరు కొంత మేరకు ఇంగ్లీష్ మాట్లాడినప్పటికీ మరియు మీ బిడ్డ ఇంగ్లీష్‌లో మాట్లాడటం మరియు చదవడం చేసినప్పటికీ కూడా ఈ సేవలను పొందే హక్కు మీకు ఉంటుంది.

మీ బిడ్డకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం మరియు అవకాశాల గురించి స్కూలు మీకు **మీ భాషలో** సమాచారం అందిస్తుంది. దీనిలో ఈ సమాచారం చేర్చబడుతుంది:

- స్కూలులో రిజిస్ట్రేషన్ మరియు ఎన్‌రోల్‌మెంట్
- గ్రేడ్‌లు, అకడమిక్ ప్రమాణాలు మరియు గ్రాడ్యుయేషన్
- స్కూలు విధులు మరియు విద్యార్థి క్రమశిక్షణ
- హాజరు, గైర్హాజరులు మరియు మానివేయడం
- యాక్టివిటీలు మరియు కార్యక్రమాలకు తల్లిదండ్రుల అనుమతి
- ఆరోగ్యం, భద్రత మరియు అత్యవసరాలు
- స్కూలు మూసివేయడం(సెలవులు)
- కార్యక్రమాలు మరియు సేవలను పొందే అవకాశాలు- అత్యంత సామర్థ్యం, అడ్వాన్డ్ ప్లేస్‌మెంట్, మరియు ఇంగ్లీష్ భాషా అభ్యసన కార్యక్రమాలతో సహా
- వైకల్యాలు ఉన్న విద్యార్థుల కొరకు ప్రత్యేక విధ్య మరియు సేవలు

### అధ్యాపకులు మరియు స్కూలు ఉద్యోగులతో సమావేశాలు మరియు సంభాషణలు

అధ్యాపకులు లేదా స్కూలు ఉద్యోగులతో మీరు మాట్లాడినప్పుడు, మీరు కోరుకున్నట్లయితే స్కూలు వ్యాఖ్యాత సేవలను అందిస్తుంది. దీనిలో పేరెంట్- టీచర్ సమావేశాలు, ప్రత్యేక విద్య గురించి సమావేశాలు లేదా మీ బిడ్డ చదువుకు సంబంధించిన ఏదైనా సంభాషణలు ఉంటాయి.

ఇంగ్లీష్ మరియు మీ భాషలో తగిన నైపుణ్యం కలిగిన వ్యాఖ్యానకర్తలను మాత్రమే స్కూలు ఉపయోగిస్తుంది. సమావేశం సమయంలో ఉపయోగించే పదాలు లేదా భావనలకు వ్యాఖ్యానకర్తలు అర్థం చేసుకున్నారనే విషయాన్ని స్కూలు ధృవీకరిస్తుంది. స్కూలు విద్యార్థులు లేదా పిల్లలను వ్యాఖ్యానకర్తలుగా ఉపయోగించదు.

వ్యాఖ్యానకర్తలు తటస్థంగా ఉంటారు మరియు సంభాషణ సమయంలో చెప్పబడ్డ ప్రతిదానిని తెలియజేస్తారు. ఎవరైనా చెప్పిన దానికి వారు చేర్పులు మరియు మినహాయింపులు చేయరు. వ్యాఖ్యానకర్తలు తమ పాత్రలను మరియు సమాచారాన్ని గోప్యంగా ఉంచాల్సిన అవసరాన్ని అర్థం చేసుకున్నట్లుగా స్కూలు ధృవీకరించుకుంటుంది. వ్యాఖ్యానకర్త వ్యక్తిగతంగా లేదా ఫోన్ ద్వారా అందుబాటులో ఉండవచ్చు మరియు డిస్ట్రిక్ట్ ఉద్యోగి లేదా బయట కాంట్రాక్టర్ కావొచ్చు.

స్కూలు వద్ద జరిగే ఏదైనా మీటింగ్‌లు లేదా సంభాషణలకు లేదా మీ బిడ్డ  చదువుకు సంబంధించి స్కూలు వ్యాఖ్యానకర్త సేవలను అందిస్తుంది. మీకు అవసరం అయితే, మీరు కూడా స్కూలును అడగవచ్చు.

### వ్రాతపూర్వక సమాచారం

వ్రాతపూర్వక సమాచారాన్ని మీ స్కూలు డిస్ట్రిక్ట్ ప్రాంతంలో అత్యంత సాధారణంగా మాట్లాడే భాషల్లోని స్కూలు అనువాదం చేస్తుంది. మీరు మీ భాషలో లేని సమాచారాన్ని అందుకున్నట్లయితే, వ్రాతపూర్వకంగా మీ భాషలో అనువదించడం లేదా మీకు మౌఖికంగా వివరించాలని మీరు కోరుకుంటున్నట్లయితే దయచేసి ఆ విషయాన్ని స్కూలుకు తెలియజేయండి.

## మీకు ఏమైనా ప్రశ్నలు లేదా ఆందోళనలు ఉన్నాయా? సహాయం కావాలా?

మీకు ఏమైనా ప్రశ్నలున్నా లేదా వ్యాఖ్యానకర్తను లేదా అనువాదకర్తను మీరు కోరుకుంటున్నట్లయితే, మీ స్కూలు సహాయపడగలదు. స్కూలులో సహాయం కొరకు మీరు అడగవచ్చు, లేదా ఈ స్కూల్ ఉద్యోగులను మీరు అడగవచ్చు:

- Paula Ogbevoen, pogbevoen@lwsd.org, 425-936-1399

## ఆందోళనలు మరియు ఫిర్యాదులను పరిష్కరించడం

**ఇవి మీ హక్కులు!**

రాష్ట్ర మరియు కేంద్ర పౌర హక్కుల చట్టాల కింద, మీ భాషలో సమాచారాన్ని పొందే హక్కు మీకు ఉంటుంది.

డిస్ట్రిక్ట్ లాంగ్వేజ్ యాక్సెస్ పాలసీ మరియు ప్రొసీజర్ యొక్క ప్రతి కొరకు ప్రధాన కార్యాలయాన్ని అడగండి. వాటిని ఇక్కడ మీరు ఆన్‌లైన్‌లో చదవవచ్చు: https://www.lwsd.org/about-us/policy-and-regulations/personnel-5000/nondiscrimination-and-affirmative-action-5010

**ఆందోళనలు మరియు ఫిర్యాదులు**

మీ స్కూలు  వ్యాఖ్యానకర్త లేదా అనువాద సేవలకు సంబంధించి మీకు ఆందోళనలు ఉన్నట్లయితే- లేదా మీకు అవసరమైన వ్యాఖ్యానకర్త లేదా అనువాదాన్ని అందించనట్లయితే- మీకు అనేక ఆప్షన్‌లు ఉంటాయి.

1. **మీకు సౌకర్యవంతంగా ఉండే మీ ప్రిన్సిపాల్ లేదా స్కూలు ఉద్యోగితో మాట్లాడండి.** మీ ఆందోళనలు పరిష్కరించడానికి మీ స్కూలు ప్రిన్సిపాల్‌తో చర్చించడం అనేది అత్యుత్తమ మొదటి దశ కావొచ్చు. ఏమి జరిగిందో వివరించండి, మరియు సమస్యను పరిష్కరించడం కొరకు సహాయపడటం కొరకు తాము ఏమి చేయగలమనే విషయాన్ని ప్రిన్సిపాల్ తెలుసుకునేందుకు అవకాశం ఇవ్వండి.

2. **మీ స్కూలు డిస్ట్రిక్‌తో మాట్లాడండి.** మీ ఆందోళనలను పంచుకోవడం కొరకు మీ స్కూలు డిస్ట్రిక్‌ని కూడా మీరు సంప్రదించవచ్చు. డిస్ట్రిక్ట్ ఆఫీసులో ఉండే పౌర హక్కుల సమన్వయకర్త లేదా సూపరింటెండెంట్‌కి కూడా మీరు కాల్ చేయవచ్చు.

3. **మీ ఆందోళనలను పరిష్కరించడంలో సహాయం కొరకు అడగండి**. మీ హక్కుల గురించి మరింత సమాచారం కొరకు లేదా మీ ఆందోళనలను పరిష్కరించడం కొరకు ఈ ఏజెన్సీలను మీరు సంప్రదించవచ్చు.

   ఈక్విటీ అండ్ సివిల్ రైట్స్ ఆఫీసు
   ఆఫీస్ ఆఫ్ సూపరింటెండెంట్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్
   360-725-6162 | www.k12.wa.us/equity

   ఆఫీస్ ఆఫ్ ద ఎడ్యుకేషన్ అంబుడ్స్
   1-866-297-2597 | oeo.wa.gov

4. **మీరు ఫిర్యాదును నమోదు చేయవచ్చు.** ఒక ఫిర్యాదును నమోదు చేయడం, వ్రాతపూర్వకంగా- ఏదైనా భాషలో ఏమి జరిగిందో వివరించండి- మరియు దీనిని మెయిల్, ఇమెయిల్ పంపడం లేదా స్వయంగా డిస్ట్రిక్‌కు అందించండి. మీ రికార్డుల ఒక ప్రతి మీ వద్ద ఉంచుకోండి.

   30 పనిదినాల్లోగా, డిస్ట్రిక్ట్ మీ ఫిర్యాదును పరిశోధించి, మీకు వ్రాతపూర్వకంగా ప్రతిస్పందిస్తుంది. మీ ఫిర్యాదు ఆప్షన్‌లు గురించి మరింత సమాచారాన్ని మీరు ఇక్కడ పొందవచ్చు.
   www.k12.wa.us/Equity/Complaints.aspx.

ఆందోళనలను పంచుకోవడం లేదా ఫిర్యాదును నమోదు చేయడం మీపైనా లేదా మీ బిడ్డపైనా స్కూలు ప్రతీకారం తీర్చుకోదనే విషయాన్ని దయచేసి తెలుసుకోండి.